# శ్రీమద్రామాయణము

Picture of OM

## గేయ కావ్యము

రచన:
"కళాసరస్వతి", "నాటక కళాప్రపూర్ణ"
ధూళిపాళ
సీతారామశాస్త్రి
రంగస్థల, సినీ నటులు

# ప్రార్ధన (లేక ప్రార్థన)

శ్రీరామదూతా ! శ్రీ ఆంజనేయా !
ప్రణుతింతు నీపాద - పద్మమ్ములంటి
ఎక్కడెవ్వారికిని - దిక్కు నీవేగదా
నీపాదముల నమ్మి - నేకపిత మొదలిడితి

గడచె నీకృప పేర్మి - కాండములు నాలుగు
గడువనున్నపి బహు - కష్టసాధ్యములు
ఎట్టుగాతువో నీవు - నట్టడపినున్నను
మానుగ వ్రాయించి - మర్యాద దక్కించు

-----

శ్రీ రామ
శ్రీ హనుమ

## సుందర కాండము

తనభావి బాధ్యతను - తాజక్క యోచించి
నిక్కించి తల, మెడయు - జక్కయాబోతుగతి
బెదరించి మృగములను - కదలించి కుజములను
అదలించి పికిరముల - నతిచండమూర్తియై 1

మడువునం జెరలాడు - మదవారణము వోలె
కుంభికుంభస్థలిం - గుప్పించు హరియట్లు
దనుజకోటిని ద్రుంచ - జనుదెంచు జమునివలె
వేడినిట్టూర్పులను - వీరహనుమానుడు 2

ఇరు గురువులకు - వరాలిడిన జేజేలకు
భక్తికై మోడిచి - వార్ధిదాటు కడంక
కరచరణముల దా, న - గమ్మనుందూగింప
పర్వతంబది యూగె - పసిశిశువునుంబోలె 3

జలజలంజెట్లపూ - జాతులన్ని యురాల
ఆకొండ వేఱొండు - పూకొండ బుట్టెనన
వింతయేమిదియని - వెఱగంద వేల్పులు
హనుమండు భాసిల్లె - నెనలేని తేజమున 4

నగపు బీటలనుండి - నదులు పాఱగసాగె
ప్రతి గుహన్మృగరాజి - వాపోవుచుండెను
పుట్ట పట్టులు భీతి - బుసకొట్టి పాఱుచు
గ్రక్కు గరళమ్మనకు - గ్రావములు పగిలెను 5

పర్వతము బ్రద్దలుగ - పగులునని భీతిల్లి
పరుగులిడిరందఱు - పతిసుత సమేతులై
విను వీధి విహరించు - విద్యాధరాదులు
మోదాన నచ్చోటి - చోద్యంబు జూచుచు 6

రామకార్యర్థమై - ప్రేమార నేతెంచు
ఆంజనేయస్వామి - కందరాశీస్సులిడ
హనుమానుడొకతూరి - యాడించి వాలమ్ము
పాదముల్ స్తంభించి - బాహువుల్ జోడించి 7

వీనుగవనిక్కించి - పెదవులను బిగియించి
కటిసీమ గుంచించి - కనురెప్ప లెగయించి
కడుదవ్వు దిలకించి - కాళ్ళూది కొండపై
సీతలేకున్న చె - చ్చెఱ లంకదెత్తునన
జీవకోట్లన్నియుటు - జేజేలు పలికిరి 8

పాట

మోహన రాగము ఆది తాళము

పల్లవి:
జయ జయ జయహో - జయ హనుమా నీకు
విజయము తథ్యము - వీర హనుమా || జయ ||

చరణం:
సురుచిర రూపివి - శూరాగ్రణివి
ధరనీవెఱుగని - తావేలేదు
సీతమ్మ జాడను - చెచ్చెఱ దెచ్చి
రాముని వేదన - రయమున బాపుము || జయ ||

అంచు వానర వీరు - లాశీస్సు లందీయ
ఆనందమున దేలి - హర్షనాదముతోడ
ఎల్లవారలు మెచ్చ - నెనలేసి జవమున
కుప్పించి యెగసె, నా - కొండకొమ్మునుండి 9

ఆపీరు వేగమున - కచ్చోటి ద్రుమములు
ఫలపుష్పతతులతో - పసిమికొమ్మలతోడ
సద్బంధు మిత్రులను - సాగనంపెడి రీతి
అరిగియా హనుమతో - నతులితోత్సాహమున 10

కడుగాసిలినలీల - గడలిలోగూలగ
వనధియంతయు పూల - వనమట్లు గాన్పించె
రంగు రంగుల పూల - రాణించు హనుమయ్య
మెఱపులను సిండిన - మేఘంబువలెనుండె 11

ఆకాశమున బోవు - హనుమయ్య చేవ్రేళ్ళు
ఫణిసార్వభౌముని - పదితలలుగానొప్పె
ఆగ్రహంబున నేగు - నాహనుమ నయనములు
మట్ట మధ్యాహ్నంపు - మార్తాండువలెనుండె 12

పెనుదోక నాడించి - పెందోక జుక్కవలె
అంజనాసుతుడప్పు - డాలంకదిక్కుజెన
పవనజుని జవమునకు - దిపిదిపిజులందఱును
బళియంచు మెచ్చి మే - ల్వరములవ్వారిడిరి 13

జలధిమార్గము బట్టి - చెయ్యనంబోవుచు
తన దేహమును బెంచి - దారికడ్డము గాగ
కొండయై యేతెంచు - కుత్సితుండొకని గని
పఱపుటుఱమున గుమ్మ - నొటిగి వాడోరగా 14

శోషిల్లి తేరుకొని - శుద్ధచిత్తంబుతో
పవనసూతికి మ్రొక్కి - పవమాననందనా!
నీకు వైరిసిగాను - నెచ్చెలిసి సుమ్మీ
మైనాకుడను నేను - మజ్జనసి మేనక 15

సాగరుండంపగా - సాయపడ వచ్చితిని
నాసేవలందుకొని - నన్ను గరుణింపుము
విశ్రాంతిగొని యిచట - వెడలు మా మీదట
అనుచు మైనాకుడ - త్యాదరమ్ముగ బలుక 16

శాంతించి హనుమయ్య - సౌమ్యముగ పిసిచె
అన్నరసమున కన్న - నాదరణరసమెచ్చు
ఆనందమయ్యె నీ యాదరపు వాక్కులకె
యేబ్రతిన బూనితిని - యెచ్చోట నాగనని 17

రామకార్యార్థమై - రయముగా జనవలెను
ఆలస్యమైనచో - అర్కుండు గ్రుంకునని
మమత మీఱగ మదిని - మైనాకుమైని మిరి
ఆహనుమయేగెన - య్యంబరపు మార్గమున 18

వేచి చూచుచునున్న - వినువీధి సురవరులు
పవనాత్మజుని శక్తి - బరిశీలనము సేయ

దనుజరూపము దాల్చి - చెనుమనగ, సురసదా
వికృత స్వరూపయై - వేవేగ వచ్చుచు 19

ఆకలిగ నున్నది - యాహార మెదిలేక
నిన్నిపుడు మ్రింగుటెటు - నిక్కమని యఱచుచు
బ్రహ్మయిచ్చిన వరము - వ్యర్థముగ బోదనుచు
పావనిని మ్రింగుటకు - వక్త్రంబు దెఱవగ 20

విజ్ఞాని హనుమండు - విషయంబు గ్రహియించి
తక్షణము తానపుడు - తన దేహమును గుంచి
అంగుష్ఠమాత్రుడై - యాపెనోటను దూరి

చంగునన్ వెలివచ్చి - చెక్కగా నెగుఱుచు 21

దాక్షాయణీ! యని - తా వందనము జేయ
నెమ్మదిని హనుమాను - నిజశక్తి దెలిసికొని
స్వస్వరూపముదాల్చి - జయమంచు దీపించె
ఆంజనేయుండఱిగె - నాలసింపక నచట 22

దేవతలు పయనించు - దివ్యమార్గంబున
రయముమై హనుమని - ర్భయముమై జనుచుండ
కుంటువడె వేగంబు - కూలెబలమొక్క పఱి
కారణంబే మని - కనగ నల్దిక్కులను 23

సౌందర్యమూర్తియై - సరసగుణ రాశియై
వజ్రనిభ కాయుడై - వరవీరుడై వెలుగు
హనుమాను మ్రింగ, దా - నాసించి, సింహికను
రాక్షసి వడివచ్చి - ఱంకెలిడుచుండగ 24

గ్రహియించి పావని - కడలి భూతంబని
తనఛాయ గ్రసియించి - తన్నుదిన నున్నదని
భీతిల్ల కింతయును - వీకమై వెంటనే
పెంచె తనదేహమును - పెద్దకొండంతగా 25

అంత సింహిక బెంచె - యలమేరువన, మేను
ఆ మీద హనుమవ - ర్షాంబుదం బంతయ్యె
పెరిగి సింహికయును - పిలయ వారిదమంత
గుహబోలు తననోరు - గొబ్బునందెఱవగా 26

క్షణములో పవనజుడు - కడు సూక్ష్మరూపియై
దాని నోటందూరి - తన దేహమునుబెంచి
అఱవఱలుజేసి య - య్యతివ కాయమ్ము
అణురూపియై వెలికి - నఱుదెంచి చివ్వున 27

ఎగిరి యాకాశమున - కెల్లరున్వెఱగంద
తా గాంచెనటనుండి - దక్షిణము నొకదీపి
తాదలచి నెమ్మదిని - నాదీపి లంకయని
కుప్పించి దూకెదా - గొబ్బునన్ లంబగిరి 28

అంత దవ్వేగసియు - నాయాసమున్గనక

అప్పుడే కదలెదా - నచటి పింతలుగాన
కన్దోయికింపుగా - గనె పచ్చికబయళ్ళ
ఒప్పుదీపించెడి - యుద్యాన వనములను 29

ఆకసంబంటున - య్యవనీజ సంఘముల
నాల్గుకాలంబుల - న్నలువొప్ప బాఱుచును
ప్రాణి కోటుల దూప - బాపెడి ప్రవాహముల
పన్నగపు గుంపువలె - బ్రాకులేదీవలను 30

పై పైకి నెగబ్రాకు - పట్టుపురుగుల గముల
కన్నుమూయకబురిం - గాపాడుచుండెడి
కరిపైరి నిభుల, ర - క్షక భటావళులను
మయశిల్ప చాతుర్య - మహిమంబునుండెల్ప 31

రాక్షసుల నిలయమౌ - లంకాపురింగాంచి
హనుమండు డెందమున - నా నందముంజెందె
పురిజొచ్చు టెట్లని - పూర్ణముగ యోచించి
లాతులెవ్వరు గన్న - రాము పని చెడునని 32

అర్కుండు గ్రుంకు వఱ - కచ్చోటనే డాగ
పవన సూతికిదోడు - పడవచ్చెనో యనగ

పినుపీథి సింతలో - గనుపింప జందురుడు
తగ్గించి తనమేను - దా బిల్ల కోతియై 33

హనుమయ్యె దూకెను - దనుజపురి దిక్కునకు
నాల్గుచదరంబులై - నలువొందుబాటలను
భర్మకుడ్యంబులను - పగడంపు దూలముల
గారుడస్తంభముల - గనకంపు శిలలను 34

రత్నాలకాంతులవి - రాజిల్లు మిద్దెలను
చెలువాఱు చిత్రాతి - చిత్ర తోరణములను
కఱకు రాక్షసభటుల్ - గట్టిగా గాపాడ
దేవతానగర, విభ - తేజమున భాసిల్లి 35

అలకానగరిబోలి - విలసిల్లు లంకకు
సామీప్యమునకేగి - శ్రద్ధగా దిలకించి
ఇట్టి పురవరమెట్లు - పట్టనౌనో ! యని
హనుమన్న కెదలోన - బెనుదిగులు రేకెత్త 36

సీతమ్మఁ దలచుకొని - చింత నెమ్మదివీడి
ప్రాకారముంజేరి - భావిదశ యోచించి
తరుశాఖలంబ్రాకి - మరల ముందుకుజూచి
వర చతుశ్శాలలను - వైడూర్యవేదికల 37

మణిమండితంబైన - మందిర ద్వారముల
కలహంస కలకంఠ - కలకూజితంబులను
విచ్చు కత్తులబట్టి - విహరించు భటరాజి
రాజిల్లు లంకను - రామభక్తుడుగాంచి 38

ఈ లంక గెలువంగ - నేరికి నసాధ్యమని
హనుమండు భావించె - నంతరంగములోన
శ్రీరామ, సౌమిత్రి - శౌర్యధైర్యాదుల
వానర శ్రేష్ఠుల - బలమునుం జలమును 39

మదిజ్ఞప్తికిం రాగ - నెద పదిలపఱచుకొని
కొండంత మోదాన - కుప్పిగంతులువైచె
రాము కార్యమునకా - రాత్రితోడ్పడగవచ్చె
నన్నట్లు చందురుడు - వెన్నెలలనించె 40

ఉత్తర ద్వారమున - నత్తటింబురి జొరగ
నలుదిశల బరికించి - నాలుగడుగులు వైవ
సింహనాదంబొండు - చెవిదోయినింబడెను
గర్జనను విని హనుమ - కలయజూడంగా 41

నేత్రగోళమ్ములను - నిప్పుకణములురేగ
ప్రత్యక్షమైమున్ను - మృత్యువననొకయోష
"ఎవడురా నీవిచటి - కేలవచ్చితివి?
దేవతాధిపుడేని - దివిజారిపురిజూడ 42

నను వేడగావలె - నాయాజ్ఞనొందవలె
ప్రాణాశగలదేని - బారివొమ్మ"ని బలుక
అచలితుండై హనుమ - యామెనే ప్రశ్నించె
"నీవెవ్వరో ముందు - నిజముగా దెల్పు"మని 43

రావణుని యానతి - లంకగాతుననేను
నాపేరు 'లంక'రా - నీపేరు జెప్పుమన
"నాకథ వచించెదను - నగరియందముగాంచి
అరుగనున్నప్పుడని" - హనుమగట్టిగజెప్ప 44

ఆగ్రహంబున లంక - యఱచేత బాదెను
దెబ్బతిని బొబ్బలిడి - తీవ్రముగ గినిసియు
ఆడదని దయదలచి - ఎడమ పిడికిట బొడువ
గోలగా నేడ్చుచు - నేలబడియాగోల 45

"కరుణింపు వానరా - కాపాడు నన్ను
తరుణి, నన్ జంపుట - ధర్మంబు గాదనెను
ఎన్నడు వానరుఁడు - నన్ను నోడించునో
పతనంబు లంకకు - ప్రారంభమప్పుడను 46

బ్రహ్మశాపంబిపుడు - ఫలమునకు వచ్చె"ననె
"నీ రాక కారణము - నేనెఱుంగుదు"ననె
" నిర్భయంబుగ బొమ్ము - నీకు శుభమౌ"నన
తక్షణమ హనుమండు - డాకాలు ముందుంచి 47

ఆ ద్వారమున బోయి - యాలంకలో జొచ్చి
పదితలల రావణుని - భాగ్యోన్నతిం జాటు
పూ ముత్తియంబుల - పొలువు మీఱి నయట్టి
రాచ??టంబుజూచి - రాజిల్లె నెమ్మదిని 48

మణి మందిరమ్ములను - మాణిక్యరాసులను
అసమానమై వెలుగు - పసిడి పాత్రలను
సురకన్నెలను నెన్ను - వరభామినులను
రమణీయ మణిమయ - రత్నశాలల గనెను 49

వీనులకు నింపైన - వేదనాదము వినెను
సామగానముతోడ - స్వస్తివాక్కుల వినెను
మంజుతర మంజీర - మధుర రవముల వినెను
మా త్రికుల కటకచయ - మహితధ్వనుల వినెను 50

పరమల్లతతి భుజా - స్ఫాలన ధ్వని వినెను
వందిమాగధపాళి - ప్రస్తుతుల దా వినెను
గర్జించు రాక్షసుల - గర్జనల రొద వినెను
దురపిల్లు నంగనల - దుఃఖస్వనము వినెను 51

సంశ్రద్ధధానులను - సంపిత్ప్రధానులను
విశ్వప్రధానులను - వేర్వేర్విధానులను
పరిశుద్ధ భావులను - బహుగుణోత్తములను
నిరుపమోద్ఘాతలను - నెందఱనో వీక్షించె 52

నాల్గుజాతుల మేటి - నారీమణుల గాంచె
మదిర వెల్లగ త్రాగి - మతులనే గోల్పోయి
తమ భర్తలను కొని - తమచెలులపైబడుచు
రతిసోతి సొక్కిన - రమణులను వీక్షించె 53

ఇందఱిలో నా సీత - నెచ్చటను గానక
సంతాపతప్తుడై - సామీరియప్పుడు
కామరూపము దాల్చి - కనుబ్రామి యందఱకు
వారణారూఢులౌ - వాసికెక్కిన భటుల 54

పౌరుషంబున దూకు - పాదాతి దళములను
కోటి మణి దీప్తమౌ - కుడ్యముల నొప్పాఱి

పంచరంగుల కాంతి - నెంచశక్యముగాని
రత్నముల రంజిల్లు - రావణాలయముగనె 55

వెదకె నావీరుఁడా - వీటిలోపలనున్న
వాడవాడయు దిరిగి - మేడమేడయు నెక్కి
మూలలను, ముంగిళ్ళ - మొగసాలలందునను
తోటలను, దొడ్లను - దారువులను, బావులను 56

ఇంటింటనుంగల - వంటశాలలయందు
గొంది గొందులయందు - సందు సందులలోన
నెమకి నెమకి విసిగి - నిశ్చలత యోచించి
రావణుని యాప్తులు - లంకలో ప్రముఖులగు 57

రక్కసుల యిండ్లన్ని - లంఘించి గాలించె
సీతమ్మగానమిని - చింతిల్లి నెమ్మదిని
రావణుని నగరు, బీ - రమ్మొప్పగా జొచ్చి
దీక్షతో రోసెను - దిక్కుదిక్కులయందు 58

అరిరాజి భయపెట్టు - వాయు, కరిసమూహముల
కామమును కల్పించు - కమనీయ గేహముల
దారు నిర్మితమైన - చారుసౌధంబులను
చెఱసాలనున్నట్టి - సీమంతినీ మణుల 59

పగటి వేళనుగూడ - వగలాడులంగూడి
క్రీడింప నొఱపైన - కేళీగృహంబులను
ఎన్నెన్నొ గాంచెనా - యినపుత్ర సచివుండు
రజతాచలము మీఱు - లంకాపురంబులో 60

బంగారు పానుపుల - పగడంపు తలగడల
మనసులను దోచుకొను - మత్తకాశినులను
కస్తూరి పాటీర - కమనీయ ఘుమఘుమల
రతిక్రీడలను దేలు - లావణ్యవతులను 61

మయనిర్మితంబై - మణి మండితంబై
జగతి గణనీయమై - చక్కగా భాసిల్లి
ధగధగత్కాంతులం - దనరారుచుండెడి
పుష్పకంబును గాంచి - పొంగెనా హనుమయ్య 62

ఆదటం జేరితా - నంతఃపురంబునకు
పిలువగట్టగరాని - వలువలను హారముల
కరకంకణమ్ములను - కాలియందియలను
నడుమునొడ్డాణముల - నలువొప్పధరియించి 63

పానక్రీడల, నేల - పడిపోయి దొరలుచు
పయిుటలే లేనట్టి - ప్రమదలను జూచెను
పద్మసన్నిభమైన - వదనముల భాసిల్లు
సిద్దురలు లేనట్టి- ముద్దియల నరసెను 64

చీరలు, రవికలుం - జాఱుపాటెఱుగక
బంగారు రుచి మించు - నంగముల పొంగులను
మహార్షలకుగూడ - మదిమార్చు రమణులతొ
లలిగూడి సిదురించు - రావణుని గాంచెను 65

తళుకు బెళుకుల గులుకు - తాటంక రుచులతో
బంగారు సరిగంచు - రంగారు చేలముల
గంటలను మ్రోగించు - గండపెండేరముల
మహికిసిగ్గుల నీను - మణిహార దీప్తులను 66

సురకామినులనేలు - సుందరీమణులెల్ల
వరుసగా నటజేరి - పదములొత్తుచునుండ
కాఱుమేఘము పోలె - కమనీయగాత్రుడై
దేవేంద్ర నిభుడౌచు - దీప్తించె రావణుడు 67

నక్షత్రపాళులకు - నాధుడై వెలుగొందు
తారేశుడన బహు - నారీమణుల నడుమ
సురతేచ్ఛలందేలు - కఱకురావణుగాంచి
అకలంకుడనుమాను - డఘముగా భావించె 68

ఇట్టిపాపపుచోట - నెట్టుండు సీతయని
మండోదరీదేవి - మందిరమ్మునకరిగె
రత్నభూషితమైన - రవణాళిరుచులతో
గొప్పగా మెఱసెడి - నొప్పైన చీరలతో 69

పండుపెన్నెల బోలు - మెండుకాంతులనీను
మండోదరింజూచి - మారుతాత్మజుడు
దేవి సీతమ్మయని - దిగ్భ్రాంతిజెందెను
తేఱుకొని తక్షణము - తీక్ష్ణముగ యోచించి 70

సీత కాదనెడి, సి - శ్చితికిదావచ్చి
మరల మరలనురోసె - మందిరములన్నియు

ఎచ్చటను గాంచకా - యింతి సీతమ్మను
హనుమంతుడెదలోన - నతిఖేదమునుబొంది 71

అసురేంద్రు జవమునకు - నబ్ధిలో గూలెనో
ఈ దుష్టదానవుం - డెంధైన దాచెనో !
పాతకుఁడు రావణుఁడు - బలవంతమొనరింప
మరణించియుండెనో - మాత సీతమ్మయని 72

కుమిలి కుమిలాతండు - కుందెడెందమ్మున
నూతనోత్సాహమ్ము - చేతమున ధృతిసేయ
వెదకె సింకొకమాఱు - వీరాంజనేయుండు
సందులను, గొందులను - సదనములగములను 73

గుంటలను, వంకలను - గొలకులను నదులను
కేళి వనశాలలను - నేలమాళిగలను
కడిగిగాలించియా - కామరూపుఁడుహనుమ

కమలలోచన సీత - గానరాకెచ్చటను
ప్రాణత్యాగముజేయ - బహుయోచనలుజేసి
ఆత్మహత్యకుబూను - టతిపాపమంచెంచి 74

పాట

రాగప్రతాప్ రాగము ఆదితాళము

పల్లవి:
రామయ్యా - ఏమయ్యా
రాదానీదయ హనుమానునిపై || రామయ్యా ||

అనుపల్లవి:
కోమల మృదు నీపదములె నమ్మితి
కోదండరామా - కోరిక దీర్పవా? || రామయ్యా||

చరణం 1:
సృష్టిస్థితి లయకారణ మీవు
శిష్టులబ్రోచే శ్రీహరి వీవు
దుష్టులనణచే శమనుడవీవు
ఇష్టభక్తులను యిమ్మగ బ్రోవుము || రామయ్యా||

చరణం 2:
నీకొఱకే గద సిర్వారామముగ
అవనీసుతకై యలమటించుటలు
మార్గము జెప్పుమా తనుజూపి
జయమునొసంగుము జయశ్రీరామా || రామయ్యా ||

రామరామ రామసీత రామరామ రామసీత
అనుచునాహనుమంతు - డత్యధిక భక్తితో
తలనెత్తిచూడగా - దాగాంచెనొకవనము
అరిగె నాతండాశ - నయ్యశోకాటవికి 75

మ్రొక్కి వేల్పులకెల్ల - ముందునకు సాగుచు
ఇంపైన శిఖరముల - పెంపైన సౌధమును
మధువారి కొలనులను - మణికుట్టిమపుమెట్ల
క్రీడావనమ్ములను - కృతకాచలమ్ములను 76

నందన ముబోలు, నా - యంద ములగాంచితా
దట్ట మౌనచ్ఛటి - చెట్లకొమ్మలదూఁక
పూలు మేనున రాలి - పుష్పగిరివలె దోఁచె
అవనిజకునై రోయ - నడుగడుగునందున 77

చేరువంగనెనొక్క - శింశుపావృక్షమును
ఆచెట్టు కొనసెక్కి - యాత్రముగ వీక్షించె
రామదర్శనలోల - రమ్యశుభగుణశీల
చారుతరశుభగాత్రి - జానకీదేవిపైకై 78

మాసిన వలువతోడ - మతిలేసిదానిగతి
ధృతిదప్పి చేరువం - బతిలేసి సతివలె
కాలువల్గట్టెడి - కన్నీళ్ళుగలదాని
రక్కసల, గట్టి పా - రా చుట్టు గలదాని 79

సిడుదయై నీలమై - నెఱి మించి శీర్షమున
కటికచీకటి దట్ట - గలవేణిగలదాని
కను మూసి తనయాత్మ - కాంతునిందలచుచు
వ్యాకుల మనస్కయై - వసుధపై బడియున్న 80

ఒక కాంతనుంజూచి - యూహించి సీతయని
అంతరంగమ్మునం - దానందమునుజెంది
ఆదటన్ యోచించి - యాసతియె సీతయని
సిర్ధారణముజేసి - సీతిమంతుడు హనుమ
తనలోన దానిటుల - తలపంగసాగెను 81

పాట

కల్యాణ వసంతరాగము ఆదితాళము

పల్లవి:

దైవ లిఖితమును దాటగతరమా
వేల్పులకైనను విభులకునైనను ||దైవ||

చరణం 1:

అధిదేవతవు - ఆదిలక్ష్మివి
ముగ్గురు మూర్తుల - మూలపుటమ్మవు
నీవాయీగతి - నేలనుగూలి
పతిదేవునకై - పలవరించుటలు ||దైవ||

చరణం 2:

రక్కసుడగాను - రాముని దూతను
రాముడంపగా - రయమున వచ్చితిని
నిను కనుగొంటిని - నే నీ వనమున
నన్నెదనమ్ముము - నాతోబలుకుము ||దైవ||

ఆమెదుస్థితి గాంచి - యనుమండు శోకించె
వేల్పులకు నేనియును - విధివ్రాత తప్పదని
గడచి బ్రతికితి మంచు - గర్వపడరాదని
సీతాపతియు, సీత - చిఱునిదర్శనమని 82

విశ్వమిదియంతయును - విశ్వేశుసృష్టియని
అందు మానవుడొక్క - యాటబొమ్మనియెంచి
వేదముల సారమై - విశ్వహితరూపియై
శ్రీలక్ష్మి దేవివలె - విద్రూపమునుగల్గి 83

విలపించు సీతతో - వెంటనే భాషింప
నెట్టులని యోచించి - నిశ్చల మనస్కుడై
పరులెవ్వరును తనను - పరికింపకుండంగ
నెట్టనన్ హనుమయ్య - చెట్టుకొమ్మలడాగె 84

హనుమన్న కార్యమిది - యయ్యె సంపూర్తియని

దశకంథరుని మోము - దాజూడనన్నట్లు
అతని కఠినపు మాట - లాలించనన్నట్లు
చందురుఁడు మరలెను - చల్లగానింటికి 85

నాలుగవ జామున - మేలుకొలుపులతోడ
నాదస్వరంబులు - వేదనాదంబులు
సామగానంబులు - శాస్త్రార్థచర్చలు
హనుమయ్య చెవిసోకి - యాశ్చర్యమొదపించె 86

దివిటీల వెలుతురులు - దిక్కులను వెలుగొంద
శిరమెత్తి చూచెనా - చిన్మయుడు మారుతి
చందనపు ఘుమఘుమల్ - ముందుచనుదెంచుచు
రావణుని రాకను - ప్రకటించుచుండెను 87

ఇంపారు మద్యముల - సొంపారు నయనముల
రతిరూపుగేరెడి - రక్కసలు కొందఱు
రంగారు బంగారు - భృంగారువులనిండ
మధురంపు మదిరను - బదిలముగ బట్టుకొని 88

అచ్చరల నొంచుమే - లంగనలు కొందఱు
ఇరుపార్శ్వములను, చా - మరములను వీవగా
పిరిబోండ్లు లతిమీఱ - పెల్లగొడుగులుబట్ట
హంసయానలుకొంద - ఱారతుల నిడుచుండ 89

చీసిచీనాంబరాల్ - చెలువొప్పధరియించి
పట్టుపరుపులపైన - బంధురపు నడకలతో
కమలాక్షులంగూడి - కామి, యారావణుఁడు
శృంగార నాథుఁడన - హంగుమైనేతెంచె 90
అదిజూచి హనుమాను - డంగుష్ఠమాత్రుఁడై

భాపికథనంతయుం - బరిశీలన మునేయ
ఆకులలములమధ్య - నతిసేర్పుగానక్క
రహిమీఱ రావణుఁడు - రామపత్నినిడాయ 91

దశకంఠు రూపుగని - తల్లడిల్లుచు సీత

అంగసౌందర్యముల - నగుపించనీయక
కాలు సేతులతోడ - గప్పుకొని కూర్చుండి
శీలవతి సీతమ్మ - శీర్షమును వంచి 92

శ్రీరామునెదలోన - చింతించి శోకించ
కామాంధకారమున - గనుదోయి గన్పడక
సిగ్గుయెగ్గులు వీడి - సీతతోరావణుఁడు
"సుందరీ! నీపిట్టు - లెందులకు గుందెదవు? 93

తలనెత్తిజూడుమా! - దశకంఠురావణుని
పరులెవ్వరిచ్చోట? - ప్రాణనాథుఁడనేను
నీరూపమునుజూచి - నిలువలేకుంటిని
కరుణమీఱగనేలు - కాదనకనన్ను! 94

రక్కసుల నేతను - మ్రొక్కుచుంటిని నేను

నీపాదముల నొత్త - నేలజ్జజెందను

పరపురుషుగూడుట - పాపమంచెంచకుము
వాంఛలేని జడులు - వాగెడుకూతలపి 95

పరస్త్రీల గవయుట - పురుషలక్షణమండ్రు
కటిక నేలనుబండి - యటమటింపగనేల
పట్టుపఱుపుల మీద - బవ్వళించుచునుండి
రత్నాంబరాల్గట్టి - లక్ష్మివలె సుఖియించు 96
రాణులందరు నిన్ను - రక్తిమైసేవింప

తొలి, నేరుదాల్చని - తొడవులంధరియించి
నాకులనుగెల్చిన - నాతోవసింపుచు
పట్టంపురాణిపై - పరిష్వంగ మెమ్మ 97

కోటికోరికలైన - కోరుకొమ్మీవు
వెంటనేతీర్చెదను - విశ్వేశుడడ్డిన
వయసుండగనె, కామ - వాంఛలనుదీర్చుకో
వలకేళిదేలని - వారిజన్మమదేల? 98

రమణి నె, రాజ్యమును - రక్షించుకొనలేని
భీరుఁడౌ, రాముకై - పిచ్చిదానివికాకు
ఇంకేటి రాముఁడు! - యింకెచటి లక్ష్మణుఁడు
అడవిలోవారంత - మడిసియేయుందురు 99

చావకయెయున్నను - జలధిదాటగలేరు
జలధినిందాటినను - జన్యమెటుసేతురు
జన్యమొనరించినను - జయమందుటదికల్ల
నిన్నెట్లుగాతురు - నెలతరో! వారు?" 100

అనుదశాస్యునిపలుకు - లాలించియవనీజ
శోకంపుమూర్తియై - శుష్కించిపోయి
గడ్డిపోచనొకండు - నడ్డంబుగావైచి
రక్కసునిజూడకయె - గ్రక్కునంబలికె 101

"పాతకీ రావణా - ప్రల్లదములాడకుము
అగ్నినిందాకుచో - వాతమగుటతథ్యము,
పుట్టితినిపుడమిని - మెట్టితినియాజినిలు
నాపైని మనసునిడి- నాశంబుగాకుము 102

ఏపాపమెఱుగని - యేకపత్నినినేను

రఘుకులోత్తంసుగా - రాబంపు సతిని
రపికి యెండదియెట్లో - రాముసకుసేనట్లు
పేర్పరుపగాలేరు - పిబుధులైనను మము 103

పరదారనాశించు - పారదారికులెల్ల
నికృష్టపుంజావు - సిక్కముగజత్తురు
నీదుష్టబుద్ధికి - నీదారసుతులను
బలిచేయబోకుము - భద్రముగ బ్రతుకుము 104

వేదశాస్త్రంబులను - పిరిపిగాజదిపినను
పూజలును హోమములు - బొలుపాఱజేసినను
దయయు సత్యమ్మును - దాంతియును శాంతియు
తేసివారెల్లరుం - గాసివారేజగతి 105

పెద్దలెవ్వరులేర - బుద్ధినీకుంజెప్ప?
చెప్పినను వారతీ - వొప్పవనుకుందును
నీకర్మఫలమునకు - నెవరయ్యకర్తలు?

తలపగిలిచత్తువు - లలినన్ను దాకుచో 106

ఇప్పటికినైననీ - తప్పిదముదెలిసికొని
నానాధుగొనివచ్చి - నన్నప్పగింపుము
రాముపదములనంటి - ప్రేమతోశరణనుము

కానిచోరాముండు - కసిదీరసినుజంపు" 107

అనుచునాభూపుత్రి - యల మటించుచునుండ
రావణుఁడు పెండియు - ట్లనెను, సీతమ్మతో
"పిలపింతువేలనే! - లలనామణీ! నీవు
పెన్నిధివచ్చినీ - సన్నిధిం గూర్చుండ 108
పింతయిది యేమది - యింతిరో నీచెంత

నయనములు జూచుటకు - నాజూకుగానుండి
భగ్గుమని మండెడు - నగ్గివర్షము గుఱియు
పలుకు సవ్వడిచాల - కులుకుగా నుండియు 109

ఉఱుములను నుఱుముచు - నురుభీతిగూర్చెడిని
బేలరో నాపలుకు - లాలింపుమిప్పుడైన
కాదన్న నౌనన్న - నాదానవే నీవు
తప్పుకోలేవు నీ - తాతదిగి వచ్చినను 110

ముద్దరాలా నిన్ను - మోహించితిని నేను
మురిపాలదేలించి - ముద్దులంగురిపించి
మదనకదనమునందు - మైమఱచి భోగించి
యుగమొక్కక్షణముగా - నెగజిమ్మి సుఖియించు 111

కాముకుఁడనేనని - యేమేమొ వాగెదవు
కామమేలేకున్న - గణుతికెక్కెడెవండు
కాముగెల్చినవాఁడు - కానరాడెవ్వడు
కామహరునకుగూడ - కామమ్ముగలదే 112

కామమేమూలమ్ము - ప్రేమకీజగతిలో
ప్రేమయేమూలమ్ము - పృధివిలో సృష్టికి
స్రష్టయుద్దేశమ్ము - ప్రగతిసాధించుటయె
ప్రగతియేలేకున్న - జగతియెక్కడిదే? 113

కలదింకనీగడువు - కాంతరోనెలయొండు
హృదయమ్మునిప్పుడే - పదిలమొనరించుకొని
ఎదలోన శ్రీరాము - కథలన్నియును మఱచి
కామసుఖమీయగదె - కలికిరో నాకింక 114

కోటికొక్కడైనలేఁడు - మేటి మగఁడునాకునీడు

అట్టినన్నుకాదన, నీ - వనుభవింతుదానిఫలము
అక్కసమును దీర్చుకొనగ - ముక్కలుగా నిన్నునఱికి
వంటయింటికుందేలుగ - వండుకొని భుజింతురునిన్ను" 115

అట్టులాతడాగ్రహింప - నక్కడికొమ్మలు కొందఱు
తమకన్నులసైగలను - తమకరతలసన్నలను
భయపడకుమ తల్లీయని - పలుమారులుజెప్పగా
అతులితధైర్యముతోడుత - నాజానకియిటు పలికె 116

"ఓరోరి నీచుడా - కారుకూతలివేల?
మ్రొక్కినను వినకుండగ - మ్రుచ్చిలించితివి నన్ను
శ్రీరాముండప్పుడున్న - చించి నీదుదేహమ్మును
కాకులకును, గ్రద్దలకును - కబళముగావేసియుండు 117

అంగనామణులనెల్ల - దొంగవైకొనివచ్చి
కామేచ్ఛను దీర్చుకొనగ - ప్రేమపడుచునుంటివి
ఇచ్ఛలేనిసతులబల్మి - దెచ్చుటకడుపాపమగుట
వారియుసురు తప్పకుండ - కారింపకపోదునిన్ను 118

అట్టివారియశ్రుకణము - లంబుధులై పొంగిపొరలి
లంకనంతజుట్టుముట్టి - లయముజేసితీరును

శత్రుఘ్నుండొకడెచాలు - సమయింపగనసురగణము
లక్ష్మణుండొక్కడౌను - లంకంతయురూపుమాప 119

పతివ్రతలు కన్నుదెఱవ - బ్రహ్మాండమెబ్రద్దలగును
నేనుదలచుకొన్నచో - నిన్నిప్పుడె మడియించెద
కాని స్వతంత్రములేమిని - కన్నడగాజూచుచుంటి
కావుననేబ్రతికితివి - కాలయముని పాలుగాక 120

రాముడెనాసర్వస్వము - రామమూర్తినాదురక్ష
ఆరాముడెనీకుయముం - డాతనిచేజత్తువీవు
కాంతువునీపాపఫలము - కన్నులార మాసములో
నావాక్కులపెప్పుడును - పోవువృథానిక్కువము" 121

అనుచునాసీతకో - పాపేశమునబలుక
విశ్రవసునియాత్మజుండు - వేపమానాంగుడై
గర్జనలు, తర్జనలు - గావించుటగనుచుండిన

అతనిపత్ని ధాన్యమాలి - నావంతయుజంకులేక 122
ఎంతెంతోనీతిజెప్పి - సంతసమునుగూర్పజూడ
జాల్మడారావణుండు - చయ్యనదాసీలబిలచి

ఇంకనోర్వజాలగడెయు - జంకకున్న దీజానకి
భయముననో, నయముననో - బహుళదానభేదములనో 123

ఎట్టులైననన్నుగవయు - నట్టుజేయుడాలే మను
కాకుండిన మీశిరముల - ఖండించుటనిక్కమని

దైవంబరుదెంచినను - తన్నాపగజాలడని
చుఱచుఱజూచుచుబోయెను - కఱకుటసురరావణుండు 124

అంతనాయసురవనిత - లవనిజాతజుట్టుముట్టి
"బేలా! మామంచిమాట - లేలాగైకొనవునీవు
రావణండనిననెటు, ద - లంచితివొకానివినుము

అందముననను, చందముననను - యతనిసాటియెవరమ్మ 125

బలవంతుల, ధనవంతుల - పలుమారులుగెల్చినాడు
గ్రహములనాతొమ్మండ్రను - రణముననోడించినాడు
ముక్కోటిదేవతలకు - ముకుతాడులవేసినాడు
అతనినామమునువిన్న - నారవియేవణకిపోవు 126

రాజ్యహీనుఁడై పోయి - రమణి మొగము జూడకుండ
అడవులలోబడి దిరిగెడి - యారాముండింక రాడు
ప్రేమించు ము రావణుని - పెద్దభార్యవగుదు వీవు
మక్కువపడియతఁడు వేఁడ - నిక్కు నీకిదేల"యంచు 127

వినయముగా నర్థించియు - వినకయున్న బెదరించగ
కొంచె మైనజంకులేక - గోత్రపుత్రియిట్లు పలికె
దీనుడైన, క్రూరుడైన - హీనుడైన, లోభియైన
పతినెప్పుడు పతివ్రతలు - పరమభక్తిగొలువవలయు 128

ఇంద్రునియాశచీదేవి - చంద్రునియారోహిణియు
సగరునియాకేశిని - చ్యవనునినాసుకన్య
నలునినాద మయంతి - నర్మిలెటులజేబట్టిరో
అట్టులేరాముజే - పట్టియుంటితెలియుడీ 129

అంచునాజానికమ్మ - యెంచెనుతన మదినిట్టుల
ఏలరావలె మృగం - బేలపంపితిరాము?
రాముండులేనితటి - రావణుఁడురానేల?
మోసముననతడునన్ - మ్రుచ్చిలింపగనేల? 130

నట్టడవిగట్టడిం - బెట్టగానేలనను!
పతిబాసినేనిట్లు - వెతలగుందగనేల
నాపూర్వజన్మనే - పాపముంజేసితినో
ఏ ప్రేమజీవులకు - నెడబాటుబెట్టితో 131

ఏమౌనిశాపమున - కెఱగనేనైతినో
ఏతల్లికోపమున - నీగతిఘటిల్లెనో
అనుభవింపకతప్ప - దఘఫలంబేరికని
ఇలనుబడిదొరలుచు - వలవలన్యగచుచు 132

కోయుడీ కండలను - వేయుడీ కాకులకు
త్రోయుడీ మంటలను - మీయుల్ల మలరంగ
నీచు, రావణుసెప్పు - నే మదిందలపను
పదియునాలుగువేల - బలరక్కసులగూల్చి 133

దండి, విరాధుని - దండించి దండకను
ఖరదూషణాదులను - ఖండించిపైచి
మునియిష్టిగాచి, య - మ్మునివెంటదావచ్చి
ముక్కంటి విలువిఱచి - చక్కననుగైకొన్న 134

రఘువంశ రతనమ్ము - రాముడే నాదిక్కు
దాపురించెను మీకు - వాపోవుకాలమ్ము
ఇంటింటిలోనపెను - మంటలెగయుచు మండు
పాపంబుపండెనిక - ఫలమనుభవింపుడు 135

ఈముప్పుదప్పింప - నెవరితరమును గాదు
అనుచు యాభూపుత్రి - యారక్కసలదెగడ
కొందరాసీతపై - తిందు మంచునుదూక
ప్రక్కనే నిదురించు - రాక్షసస్త్రీ త్రిజట 136

మేల్కాంచివేవచ్చి - మీరందఱాగుడు
కడుజిత్రమైనట్టి - కలయొండునేగంటి
ప్రాతయట రామునకు - క్రోతియొక్కఁడువచ్చి
లంకంతయునుదాను - రంకెలిడుచునుగాల్చె 137

రామలక్ష్మణులంత - రణముసాగించిరి

రణమునందెల్లఱును - రాముచేజచ్చిరి
పడతులందఱునేల - బడినేడ్చుచుండిరి
ఒక్కవిభీషణుడే - దక్కెరక్కసులందు 138

రమణితోరాముండు - రహిమీఱపెడలెను
కావునను సీతమ్మ - కాళ్ళంటి మీరెల్ల
వేడుకొనుడిప్పుడే - కీడురాకుంటకన
వేఁడి, యభయముబొంది - పెడలగారక్కసలు 139

దుఃఖాతిరేకమున - దుర్విధిసిదూరుచు
తనపైట చెఱగును - తఱుశాఖకుంగట్టి
ఉరిబోసికొనుటకై - యుద్యుక్తగాఁసీత
మంచిశకునములగుట - మానెనాపాపకృతి 140

ఆయింతియేడుపులు - యాయసురబెడిదములు
ఆత్రిజటస్వప్నకథ - నాతరువుపై నుండి
అంతయునువిన్నట్టి - యాయాంజనేయుండు
ఏగంటిసీతనం - చెగిరిగంతులువైచె 141

ప్రభునాజ్ఞనిప్పుడే - పరిపూర్తియయ్యెనని
రామాజ్ఞనిక, జెచ్చె - ఱంజేయనగునని
మైథిలితోదాసింక - మాటాడుటెట్లని
శ్రీరామదూతనని - సీతయెటునమ్మనని 142

యోచించి, యోచించి - యుత్సాహమెదబొంగ
సంగీతసిద్ధిమైన - సామీరియంతట
అంగుష్ఠమాత్రుఁడై - యాకుమాటుననుండి
సుస్వరంబొప్పగా - సుందరీమణిపిన 143

రఘురాముగాథను - రాగయుక్తింబాడె

హనుమద్రామాయణము - పాట
హిందుస్థాన్ తోడిరాగము - చతురశ్రం

పల్లవి:
శ్రీరామశ్రీరామయనరండీ
చింతలనుసెమ్మదిసిపిడువండీ || శ్రీరామ ||

అనగననంగ - అయోధ్యనగరము
దానికిఱేడు - దశరథనాముడు
ముప్పురుసతులా - భూమీజానికి
కౌసల్య, సుమిత్ర - కైకేయియాయన || శ్రీరామ ||

పుత్రకామేష్ఠిని - బూరితిజేసెను
పుత్రులగనియెను - ముదమెదబొదలగ
రామ, భరత - లక్ష్మణ, శత్రుఘ్నులు
పిద్యాధికులై - పెలసిరివారలు || శ్రీరామ ||

బేహాగ్ రాగము - చతురశ్రం

పిశ్వామిత్రుడు - వేడదశరథుడు
రక్షింపయాగము - రామలక్ష్మణులనంపె
గాచిరియాగము - బ్రోచిరిమౌనుల
రఘుకులతిలకుడు - రామచంద్రుడు
ముక్కంటిపిలుపిఱచి - భూపుత్రిజేబట్టి
భార్గవరాముని - పౌరుషమణచెను || శ్రీరామ ||

కాఫీ రాగము - చతురశ్రం

తండ్రియానతి - దాటగరాదని
వనమునకేగెను - జనకజతోడుత

లక్ష్మణుండును - రామునితోజనె
దుష్టులనణచిరి - శిష్టులనోమిరి
ఆకుటిలుగట్టిరి - యలచిత్రకూటమున || శ్రీరామ ||

శుభ పంతువరాళి రాగము - సాకీ

ఇంటను సీతమ్మ - నొంటిగనుండగ
దుష్టరావణుడు - తుచ్ఛవాంఛచే
దొంగిలించిలంకక - య్యంగనామణిజేర్చె
రామలక్ష్మణులు - రమణిసిపెదకుచు || శ్రీరామ ||

తిలకామోద్ రాగము - చతురశ్రం

ఇనపుత్రుచెలి మివా - రెనసినన్నంపగా
రాముసతినఱసెడి - రామదూతనునేను
నామాటనమ్మము - నాతల్లినీవనుచు
అకలంకుడనుమాను - డతిదీనముగబలికె || శ్రీరామ ||

అదిపిన్నసీతమ్మ - యాశ్చర్యమునమునిగి
రామకథసెవరబ్బ - ప్రేమబాడుదురంచు
దిక్కులను బరికించె - దీనదృక్కులతోడ 144

ధవళచేలమ్ములు - తళతళసెమ్మెఱయగ
ఎఱుపైనముఖకాంతి - యొక్కటీడసితెలుప
పింగళపువర్ణముస జె - లగి, రంగారెడి
పిల్లకోతింగాంచి - పినకొమ్మమాటున 145

ఇదినోకుమాయయే - యేరురక్షింతురసి
సాకేతపిభుపత్ని - సంత్రస్తహృదయయై
రామ, రఘురామా - రావయ్యవేగమసి
ఆర్తిమెజపియించె - నారామనామము 146

ఇతరులెవ్వరులేమి - సిదెమంచియదనసి
శ్రీరాముప్రియదూత - శ్రీమారుతీస్వామి
తరుపుకొంచెముడిగ్గి - ధరణిజకుకై మోడ్చి
పినయాతిరేకమున - ననెనామెకీరీతి 147

అమ్మా! నీవెవరమ్మ? - అశ్రువుల్ గార్చుచు
అలమటించుచునుంటి - వచ్చరలయోషవా?
దేవతాసాధ్వివా? - దివిజేశురాణివా?
పన్నగాంగనవా? - ఎన్నగానీవేమొ 148

రాచకన్నియవంచు - దోచుచున్నదినాకు
ఒక్కటిగబెనగొన్న - యొంటివేనలితోడ
కొమ్మయూతగగొంచు - నమ్మరో! నిలుచుండి
ఎందులకునీవిట్లు - గుండెదవుతల్లీ? 149

మైలచేలముతోడ - మట్టిలోపడియుండి
శుష్కించినీవిట్లు - శోకించుటదియేల?
తలిదండ్రులెవ్వరో - తల్లీవచింపుమీ
పతిదేవుడెవ్వరో - భయపడకజెప్పుమీ 150

శ్రీరామదూతను - వారంపగావచ్చి
సీతమ్మకోసమీ - క్షితివెదకుచుంటిని
ఆమెనేగనకుండ - రాముమోమెటుజూతు
నీపాదములయాన - నేరక్కసుడగాను 151

అంజనాతనయుండ - నాంజనేయుండను
హితుడనేనంచునీ - మదినమ్ముమాతా

నీకథనుదాచకయె - నాకువివరింపుమన
ఆంజనేయునినమ్మి - యామెయిట్లనియెను 152

దశరథుని కోడలను - దాశరథిపత్నిని
జనకరాట్తనయ, నీ - తనియందురునన్ను
దశరథునియాజ్ఞచే - దండకాటవినుండ
రాముండులేనితటి - రావణుండేతెంచి 153

ఎత్తుకొని వచ్చిన - స్నిత్తోటనుంచెనన
సాశ్రునేత్రుఁడు హనుమ - సానునయముగ బలికె
ఇంతిరో! నీ పింక - చింతింపబనిలేదు
రామలక్ష్మణులచట - సేమముగనున్నారు 154

సౌమిత్రి సేవలో - రాముడలరుచునుండె
రాముడర్మిలి నీదు - సేమమడిగెను తల్లి
లక్ష్మణుఁడు వందనము - లర్పించెనమ్మా
సుగ్రీవుడెప్డు నీ - శుభము గోరుచునుండు 155

నీయునికి దెలియమని - సిర్వేదమున వారు
తిండితిప్పలు లేక - దినమొక్కయుగముగా
కాలమ్ము నెట్టెటో - గడుపుచుండిరి తల్లీ
నినుదలంపక వారు - క్షణమేని మనలేరు 156

నీచక్కదనమును - నీదు సౌశీల్యంబు
ఏకాగ్రచిత్తుఁడై - వాకొనుచునెల్లపుడు
సుందరికి నెడమైతి - సుగ్రీవ! నేనంచు
కౌసల్యతనయుండు - కన్నీరు గార్చుచును 157

మదిరైన ముట్టడు - మదినిన్నె దలచుచు
చిరునగవు నెఱుగఁడు - చింతాబ్ధిలో మునిగి
పలుమార్లు బిలచినను - బలుకుటయె కష్టము
సీత సీతయటంచు - సిగ్గిలక వచియించు 158

నమ్మనగు బంటునని - నన్నెదానెన్నుకొని
సుదతియెక్కడనున్న - పెదకిరమ్మనిబనిచె
నిన్ను నా మాతగా - నెప్పుడో గైకొంటి
నన్ను నీబిడ్డడుగ - నెన్నుకొమ్మనుచు 159

కమలాక్షిజానకికి - గట్టినమ్మికగూర్చి
ఆమెకోరికమీద - నంజనాతనయుండు
రామలక్ష్మణుల, స - ర్వాంగవిభవమును
సీతావియోగ, సం - జాతశ్రీరామార్తిని 160

రామసుగ్రీవుల - లసమానమైత్రిని
నగచరులప్రభుభక్తి - నాణెంపువీరమును
నీలాంగదాదుల - నెనలేనిశౌర్యమును
పూసగ్రుచ్చినయట్లు - పూర్ణముగవివరించి 161

మింటనేగుచునీవు - మెట్టవేసినయట్టి
రవణంబులన్నియు - రామునకుజేర్చగా
అవిగాంచిశ్రీరాము - డశ్రువులుగార్చుడు
సౌమిత్రియోదార్చి - సంతసముగొల్పెనని 162

జటాయువుమరణమ్ము - సంపాతిహితవాక్కు
రహివారధిందాటి - లంకదాజొచ్చుటయు
ఆనాటియచ్చోటి - యన్నివిషయంబులను
హనుమయ్యవివరించి - నాతల్లిజానకికి 163

నామాట నమ్మనిచో - రామనామాంకితం
బుంగరముపరికింపు - మువిదరోనీవు
నీయంకితిందీర్ప - నీకింకరునకిచ్చి
తనప్రేలియుంగరము - దాశరథిపంపెనని 164

ఆమేలియుంగరము - నఱచేతియందుంచె
పూర్ణచంద్రునిభాతి - పొలతి, మోమువెలింగె
వివాహసమయమున - ప్రేలికిందొడిగిన
వరునిరామునిరూపు - తెఱవకున్మదిదోచె 165

యీయుంగరముతోడ - నెమ్మిమున్నాడు, పె
న్నెలకుప్పలాటలా - నెలతకెడదదోఁప
సానురాగంబుగా - సామీరినాసీత

ఆయుష్మాన్భవయంచు - నాశీర్వదించగా 166

కష్టమ్ములెప్పుడును - కాపురములుండవు

మంచిరోజులునీదు - పంచజేరగవచ్చె
కపిసేనగూర్చుకొని - కౌసలేయుడువచ్చి
అనతికాలమ్మనసె - హాతమార్చిలంకంత 167

నిన్ను దోడ్కొనిపోవు - నిశ్చయంబనహనుమ,
హర్షాతిరేకమున - యాజనకజాత్మజ
సౌశీల్యసుజ్ఞాన - సౌందర్యతేజుని
అనుపమానగుణాబ్ధి - నంజనాత్మజుని 168

నెఱనమ్మినెమ్మదిని - యుఱపీడితానంత

ఎపుడునాశ్రీరాము - డిచ్చటకువచ్చునో
ఎపుడుశ్రీరాముతో - నెనసిభాషింతునో
గొనిపోవుటెన్నడో - ననుజెంతజేర్చుకొని 169

ఎపుడుమ్రందించునో - యీరాక్షసావళిని
ఎపుడుదహియించునో - యీలంకనిఖిలమ్ము
విధిని దాటెడు ప్రాణి - విశ్వమునలేదంచు
మనసునందాగిన - మాటజెప్పదొడంగె 170

గడువుగడచినవెనుక - కడుదుర్లభంబగును
ప్రాణాలతోనన్ను - రాముండుజూచుటన
హనుమంతుడిట్లనియె - అలమటించకుతల్లి
నామాటమన్నించి - నాభుజంబెక్కుము 171

గ్రక్కునంజేర్తుశ్రీ - రాము సన్నిధికి
శిలవోసియు గల్గ - దాలమ్మ్రసేయకు
ఆకాశమార్గమున - నవలీలగొని పోదు
రామాజ్ఞయున్నచో - లంకగొంపోదునన 172

ఎత్తుకనుగొన్నచో - బెత్తెడైననులేవు
ఏగతింగొని పోదు? - కాగతింబడకుండ?
డంబములు వలదంచు - నంబ సీతమబలుక
సిగ్గుపడిహాను మండు - చెట్టుక్రిందకుదూఁకి 173

నమ్మకముగూర్పసీ - తమ్మకాహానుమయ్యె
మేరుగిరితులగాగ - మేనునుందాబెంచి
అతులితోత్సాహమున - నట్టహాసమొనర్చి
స్వస్వరూపముజూప - సామీరి, వెంటనే 174

సీతమ్మదాబలికె - చిఱుతహాసమ్మున
కనుగొంటిహానుమనీ - కమనీయరూపమును
వట్టిమాటలుగావు - గట్టివాడవెనీవు
కనుకనేనిన్నంపె - కార్యార్థమై, గాని 175

క్రోతిబుద్ధిని నీవు - గొప్పగాజూపితిపి
పడతితాకందగునె? - పరపురుషుదేహమును?
వేదవాక్కులనీవు - పినియుండలేద?
నీవెంటరాదగదు - నీవుకొని పోదగదు 176

రాముడిటరావలెను - రావణువధింపవలె
రక్కసులనందఱను - ముక్కలుగనఱకవలె
రావణునిచెఱలోని - రమణీమణులనెల్ల
వేల్పులెల్లరుమెచ్చ - పిడిపింపగావలె 177

తానె గొనిపోవలెను - తామసింపక నన్ను
కనుక నీవటకేగి - జనకభూపతి సుత
సౌఖ్యముగనున్నదని - సంతసము జేకూర్చి
రాముని యిచ్చటకు - రయమునందెమ్మనగ 178

త్రైలోక్యపూజ్యుండు - తర్కతాత్వికుడను మ

చతురతను జాటుచు - చల్లగానిటుబలికె

చారుదర్శన నీవు - చక్కగా జెప్పితివి
నీ పల్కులెల్లపుడు - నిఖిలైక పూజ్యములు 179

ఎందునుంగన రారు - సుందరులు నినుబోంట్లు
జాతికంతకు నీవు - నీతినేర్పితివమ్మ
వెంటనే బోయినే - వివరింతు రామునకు
నీదు కష్టములన్ని - నిక్కముగ ననుచు 180

కొంకు రాకుండుటకు - గుఱుతొక్కటిమ్మనగ
దుఃఖాశ్రువుల మహీ - దుహితయిట్లనియె
" మనుచిత్రకూటమున - వనవీథి దిరుగుచు
బడలి నాకుఱువునం - బండుకొని నీవుండ 181

కాకాసురుండనెడి - కాకియరుదెంచి, నా
చూచుకము, ముక్కునం - జుర్రుమనబొడిచి,
వెల్లవిసరినబోక - మెల్లజుట్టుచునుండ
అడ్డికొట్టుటకునే - నొడ్డాణమును దీయ 182

చీరక్రిందికి జారి - సిగ్గుతోనే నుండ
నవ్వులాటకు నీవు - నన్నుపహసించితివి
ఆగ్రహముతోడనీ - వాదటన్ వెంటనే

దర్భపోచనుదీసి - గర్భముంజీల్తునని 183

బ్రహ్మాస్త్ర ముగదాని - వానిపైపిడువగా
తల్లడిల్లుచువాఁడు - ముల్లోక ములుదిరిగి
కడకునరుదెంచినీ - కాళ్ళపై బడ, వాని
కన్నొకటిదీసికొని - కాచితీవతని", నని 184

నామాటలుగనీవు - నారామునకుజెప్పి
రాముపాద ములకుం - బ్రణమిల్లితనుము
అన్నసేవలుజేసి - మన్ననలనందిన
మఱదిసౌమిత్రిని - మనసారనడిగితను 185

సుగ్రీవునకు హెచ్చు - శుభ ములంచనుము
సరగుననుకపివీర - సైన్యములగూర్చుకొని
నెలలోనవచ్చి, తన - నెలత, ననుగావుమను
అప్పటికిరాకున్న - నగ్నిజొత్తునటంచు 186

చూడామణినిన్నొరుల్ - జూడకుండగదీసి
ఆనందబాష్పముల - హనుమచేతికినీయ
హనుమంతుడప్పుడే - తనప్రేలధరియించి
ఉదధితీరముజేర - నుద్యుక్తుడగుచుండ 187

యీపూటనిటనుండి - యెల్లిబొమ్మనసీత
నీకరుణయుండగా - నాకుగాసియెలేదు
కపివరుల్ నాకొఱకు - గాచుకొనియుందురు
దుఃఖకాలంబెల్ల - దొలగిబోయెనుతల్లి 188

పల్లటిల్లకుమీవు - భద్రముల్ దటిసెను
కొలదికాలమునసీ - కోర్కెలన్నియుదీరు
నేపోయివత్తును - వాపోవకికనంచు
అభివాదనమొనర్చి - యాశీస్సులనుబొంది 189

వేగనుత్తరదిశను - సాగిదాజనుచుండ
త్రోవ, యోచనయొండు - తోచెనాహనుమకు

జానకీదేవితో - జక్కగాభాషించి
ఎల్లవిషయములనే - నెఱిగికొంటినిగాని 190

దనుజవీరులబలం - బునుదెలిసికొనలేదు
దానికగుమార్గమ్ము - దండమొక్కటెజూడ

రాక్షసులజంపి, యా - రావణుంజేఱవలె

అతని సిక్కణచవలె - నలయకుండగనేను 191

అంచువాతాత్మజుం - డధికరోసమ్మున

అప్పుడేవేగజని - యశోకాటవిజొచ్చి
తనగమనవేగమున - ధారుణీజమ్ములను
కూకటివ్రేళ్ళతో - కూలగాజేసి 192

భయముమైపరువెత్తు - పడతులంజూచుచు
సీతారాములనుదా - జేతమునదలచుచు
కానున్న దాసికై - కాల్జాచిహనుమయ్య
తోరణాగ్రమునందు - దూఁగాడుచుండెను 193

రక్కెసలురభసమ్మున - రావణునిందర్శించి
ఆలకింపుమోదేవ! - వాలముగిరగిరద్రిప్పుచు
వికృతంపువానరుఁడు - వీరుఁడొక్కడరుగుదెంచి

జనకరాజతనయతోడ - చనువుగసంభాషించి 194

ప్రమదావన మంతయును - పాడుపాడుజేసె వాఁడు
సీత, యశోక ములు మటుకు - సేమముగానుండెననగ
అత్యధిక పురోసమ్మున - యారావణుఁడసురవరుడు
ఎవ్వడాజాల్మ్కుఁడతని - నిప్పుడే వధింపవలయు 195

వేలాదిగ సైన్యములను - వెంటనె బొమ్మనియనగ
క్రూరాయుధవారముతో - పోరుటకై వారు రాగ
వాలము దానల్లార్చుచు - నాలము సేయక వారల
నందఱను హతమారిచి - యా మారుతతనయుండు 196

జయము రామచంద్రునకు - జయము జానకీ మాతకు
జయము సుగ్రీవునకు - జయము సౌమిత్రి కనుచు
ప్రక్కనేయున్నయురు - ప్రాసాదమ్మును జేరి
ఎక్కి దాని శిఖరముపై - నిక్కు దోఁపగూరుచుండి 197

ధ్వంసమ్ముగావించి - హింసించి రక్కసుల
అంజనాతనయుండ - నాంజనేయుడనేను
శ్రీరామదాసుఁడను - సీతకై వచ్చితని
పెనుకేకపెట్టెను - పిక్కటిల్లదిక్కులు 198

అంతవెన్వెంటనే - వింతయరదమ్మునెక్కి
ఎఱ్ఱపూ మాలలతో - నెఱుపైన దుస్తులతో
శరచాపధారియై - వీరవరుఁడైనట్టి
జంబుమాలే తెంచి - చయ్యనందు మికెను 199

ఘోరయుద్ధమ్ముజరిగె - వీరులయ్యుభయులకును
వానరశ్రేష్ఠుని మేనను - దానవుండు బరగింపగ
బాణములీరైదింటిని - ప్రబలపౌరుషమ్ముతోడ
శోణంబగు కపివదనము - శోణితబిందువులదోగ 200

అక్కజమునుచూపరులకు - మిక్కుటముగగలుగజేసి
కోపంబునహనుమంతుఁడు - దాపునగలబండనొండు
జంబుమాలిపైవిసరెను - జైసీతారామయంచు
దాసినతఁడునుగ్గుజేసె - తనదుబాణపరంపరల 201

బాణంబుల, వృక్షంబుల - బలువిధములబోరుసాగ
పరిఘనొండుసేతబట్టి - గిరగిరమనిత్రిప్పివాని
ఱొమ్ముసూటిగాగజూచి - చిమ్మమారుతాత్మజుండు
ముద్దముద్దయైపోయె - పెద్దబలుడు జంబుమాలి! 202

బ్రతుకుజీవుఁడాయనుచును - హతశేషులుపరువులెత్తి
జరిగినట్టికలనుతెఱగు - నెఱిగింపగ, దశకంఠుఁడు
అనిపెనునేడ్గురువీరుల - నమాత్యవరుతనయులను
సమరకళానిపుణులను - శౌర్యధైర్యశాలురను 203

వికటాట్టహాసములం - బ్రకటించుచుననికినఱిగి
దారుణాస్త్రసముదయమ్ముఁ - దారునవిడచుచునుండగ
తగులకుండబాణమ్ములు - తావినువీధికినెగసి
చెవులుబీటలుంబాఱగ - సింహనాదమ్మొనర్చె 204

పిడుగువోలెవారిపైన - పెద్దపెట్టుననుదూకి
పిడికింటిపోటులను - కడకాళ్ళతన్నులను
అఱచేతిచఱపులను - నారాక్షసవీరులను
పిండిపిండిగాజేసి - వెండియుజనికూర్చుండె 205

జరిగినట్టిబవరపుం - దెఱగంతయుతానువిని
అగ్గివోలెమండిపడుచు - నాపదిశిరములయసుర, వి
రూపాక్ష, దుర్ధర్ష - యూపాక్షాదులనంపె
తేవలయునుమీరిప్పుడు - తెంపుననాకోతిననని 206

కోతిగాడతఁడు పెను - కొండభూతమ్ము గాని

ఇంద్రుడు బంపించగా - నేతెంచెను మన మీదకి
మనజాతి మొత్తమును - మ్రందించుటకొఱకునై
భద్రముగానుండుడీ - బవరమ్మున మీరలనుడు 207

రథగజతురగమ్ములతో - రణమెఱిఁగిన వీరులతో
వారటి గిరిబవరమునకు - వీరము రూపెత్తెననగ
వందలనుచు, వేలనుచును - పరి మితిచెప్పంగరాని
శితబాణములావానుమసి - శీర్షమ్మ పియగ వదలిరి 208

అవియన్నియు దప్పుకొని - యారాముని భక్తవరుడు
మెఱపుతీగ మెఱసినట్లు - మేఘమ్ముల మధ్యకెగసి
ఒక్కమ్మడి మీఁద దూకి - తుక్కుతుక్కుగానొనర్చె
రథగజతురగములతోడ - రాక్షససైన్యమ్ముగొంత 209

అంతనతఁడు చెట్లతోడ - నచ్చటగల శిలలతోడ
హతశేషుల నందఱను - హతము గావించెనపుడె
అది వినగనెయదిరిపడి - యాయసురాధీశుండు
సమరోద్ధతోన్ముఖుఁడు - చండవిక్రమశాలి 210

తనసుతుడౌ నక్షువంక - తనదృష్టిని బఱపతోన
తండ్రికనుసన్నలను - తావెంటనె గ్రహియించి
బంగారురంగుమై - రంగారుచువెలుగొందెడి
రత్నఖచితమగుచుగడున్ - రాజిల్లుచునుండెడి 211

అష్టాశ్వయుతమైన - యఱదమ్ముపైనెక్కి
బాలభాస్కరులీల - పయనించి వాజికి
తోరణమునగూఱుచున్న - వీరు, కపిశ్రేష్ఠు గాంచి
భల్లమ్ములు మూడింటను - తల్లడిల్లజేసెనతసి 212

భండన పండితుఁడక్షుఁడు - పెండియు నాహను మంతుని
దారుణాస్త్ర పరంపరల - తాఱు మాఱు గానొనర్చె
గుండెలన్ని ఝల్లు మనెను - కొండలన్ని చలియించెను
వారుభయులు సలుపుచున్న - ఘోర రణక్రీడ గాంచి 213

విషపూరితబాణమ్ముల - పిడచి వడి గయయ్యక్షుడు
కపివీరుని వదనమ్మును - గాయబఱచె బిట్టుగా
అంతట నాహనుమానుం - డాగ్రహోదగ్రుడై

తనవేడిచూపుగముల - దహియించగ వాహనముల 214
కుపితుఁడౌచు, రావణి కడు - క్రూరాస్త్రచయము పి?????

కపియునుంజంక కుండ - గర్జించియు, గి కురిం?????
పింటిపైకెగసెతాను - కంటికి కనుబడకుండగ
అంత పాలు పోకయా - యక్షుఁడసుర రాజసుతుఁడు 215

పదునైదు భల్లమ్ముల - బాహుయుగళి భేదించెను
చూడ పీడు బిడ్డడంచు - తాడింపక వదలినచో
వాడక పీడిపుడె నన్ను - నోడించును వాడి మెఱసి
అంచునంతరంగమ్మున - హనుమ బిట్టుయోచించి 216

చయ్యన తన మేనుబెంచి - చఱచుచు నఱచేతులతో
వాజుల మట్టాడితోన - వసుధ గూల్చనతసితేరు
నేలదూకి యక్షుడపుడు - కేల మేటి ధనువుబటి
ఈడులేని వేగమ్మున - నెగిరి నభోవీధికి 217

అటనుండియెదిరితోడ - నప్రతిహతముగబోటి
పవన సూతి గదిసి యక్షు - పాదద్వయమును బట్టి
పాముతోక పట్టి బండ - పైన వేసి బాదినట్లు
బాదియతని నేలమీద - బ్రాణమ్ముల వాపెత్రుటిసి 218

కొడుకక్షుఁడు కపివరుచే - మడిసిననుడిచె పిసిబడగ
కోపారుణితాక్షుడై - వేప మానవ్హృదయమ్మున
అస్త్రకళానిపుణుండు - శస్త్రశాస్త్రకోపిదుడు
మాయరణమ్మున మేటి - మల్లయుద్ధపండితుడగు 219

ఇంద్రజిత్తునంపెనాత - డిపుడె క్రోతిఁగొనితెమ్మని
ఘోరశతాంగమ్మునెపై - క్రూరబాణచయముతో
గూరుచుండియింద్రజిత్తు - తేరును సాగించుకొంచు
అల్లెత్రాడు మ్రోగించుచు - ముల్లోకాల్జెవుడు వడగ 220

మీసంబులు మెలిపెట్టుచు - మాసరముగ బొబ్బలిడుచు
తోరణమున నెదురుజూచు - వీరుని హనుమంతు గాంచి
బడబాగ్నికితోబుట్టన - భగ్గమనుచు మంటలెగయు
బాణసమితి పఱగించిన - పావమానిబెగ్గడిలక 221

సింహనాదమ్మ్ జేసి - చెంగున మున్ముందు దూక
క్రూరయుద్ధమ్ము సాగె - వీరవరులకిరువురకు
ఎడమించుకలేకగపియు - నింద్రజిత్తు రోపమ్ముల

కాయముదీర్ఘమ్ము జేసి - గగనవీధికెగసిచక్క 222

వమ్ముజేసెనన్నిటినొ - క్కమ్మడి పవనాత్మజుండు
యుద్ధకర్మచణులిద్దరు - నుగ్రరూపములదాలిచి

వీజిగీషలువెచ్చగను - వేల్పులెల్ల మెచ్చగను
ద్వంద్వసమితి సాగించిరి - బొందులపైనాసవీడి 223

శస్త్రచయమ్ముల నీతఁడు - స్వాధీనుఁడు గాడటంచు
బ్రహ్మాస్త్రముతొడ్గి విడచె - పావమానిఁ బంధింపగ
కట్టుబడియెకపివీరుడు - కాలుసేతులాడింపక
పగ్గమ్ముల గట్టి, దనుజ - వరుని కొలువునన్నిల్పిరి 224

కట్టుడీ, కొట్టుడీ - గాల్చుడీ క్రోతినని
క్రుద్ధులారక్కసులు - క్రోతిగారారయిటు
నీబలమునుజూతుమని - నిగిడికేలనుంబట్టి
ఇటునటునీడ్చుచు - స్ఫటికసోపానముల 225

ముక్కుచెక్కలుగొట్టి - యిక్కట్లుబెట్టినను
మాఱుమాటాడకను - మారుతాత్మజుడు
కరితొండములక్రిందు - పఱచుబాహులవాని
బంగారుభూషలను - రంగారుమేవాని 226

క్షౌమాంబరములను - గ్రాలుచుండెడివాని
మణిరత్నఖచితమౌ - మకుటమ్ముగలవాని
స్ఫటికాసనంబునను - సౌరుగులికెడివాని
పదిశిరంబులవాని - పంక్తికంథరుజూచె 227

బిట్టుకోపంబుచే - మిట్టిపడి, రావణుఁడు
తెలియంగవలెనువీని - తెఱగంతనేడెయని
అనుచరులజూచితా - గనుసన్నజేయగ
గ్రహియించివారిట్లు - కపినిబ్రశ్నించిరి 228

ఏమిరాక్రోతీ - యెవనివాడవునీవు
ఎందులకువచ్చితివి? - యెవ్వరంపిరినిన్ను
తద్దయుంబ్రేమతో - ముద్దుగాబెంచిన
ప్రమదావనంబును - పాడుజేసితివేల 229

అనియిట్లుప్రశ్నింప - నాంజనేయుండంత
లెక్కజేయకతాను - కొక్కరించుచువారి
బంగారుగిరివోలె - ప్రబలదీప్తిజెలంగి
తలనూపుచున్ సభా - స్థలినెల్లబరికించె 230

ప్రహస్తుడా మీద - ప్రశ్నించె వానినిటు
శ్రీ విష్ణువంపెనా? - శ్రీదునకుబంటువా?
ఇంద్రునకుదూతవా? - యేలవచ్చితివీవు
క్రోతికూతలు మాని - నీతిగాబదులిడుము 231

కాకున్నతలనటికి - గ్రద్దలకువేతు మన
అభిమానఖనియైన - యాయాంజనేయుండు
ఎల్లిదముసేయకుఁడు - ప్రల్లదములాడకుండు
పొల్లు మాటాడితిర - బుద్ధిగలఅపుదు మీకు 232

సిక్కమేవచియింతు - జక్కజైవిజేర్చుడీ
శ్రీరాముదూతనై - సీతమ్మనె మకుటకు
హరిరాజుసుగ్రీవు - డంపగావచ్చితిని
అంజనాసుతుడనే - నాంజనేయుండను 233

రావణుంగనునాస - నేవమ్ముజేసితిని
అందాలజిందించు - నయ్యశోకవనమ్ము
ప్రాణములుగాచుకొన - బవరమ్మొనర్చితిని
కావలసి, మీచేత - గట్టువడివచ్చితిని 234

శ్రీరాముఁడాడాడ -సీతకై రోయుచు
సుగ్రీవునిండాసె - సోదరసమేతుడై
ఏడనున్ననుసెమకి - యేసీతదెత్తునని
భానుజుడురాముతో - బ్రతినజేసివచించె 235

అర్కజునికోర్కపై - నారామభూజాని
ఒక్కకోలనెవాలిఁ - జక్కాడి, యామీద
వానిసోదరుడైన - భానుతనూజునకు
పట్టమ్ముగట్టెను - ప్రజలెల్ల మెచ్చగా 236

కపివీరులెందఱో - కానలన్నలుగడల
వెతకుచున్నారుభూ - సుతకోసమైవారు
ఏవేలుపుంగృపనో - యీదిక్కుకే వచ్చి
కంటినేసిచ్చుట - గమలాక్షిజానకిని 237

కాదనకపినుమోయి - నేదెలుపునీతులు

చదివితివి శాస్త్రముల - చక్కనలు వేదముల
చేసిఘోరతపమ్ము - శివుని మెప్పించితివి
పరస్త్రీలజెఱబట్టి - బాధింపతగునె 238

కింకశ్రీరాముండు - కేల్దోయిపిలుబూని
రోపమ్ముపిడిచిన -లోకమ్ములల్లాడు
సౌమిత్రికనుదెఱచి - సారింపనారిని
సాగరుండైనను - సాగిలంబడవలె 239

సినుజయించినవాఁడు - మునుకార్తవీర్యుడు
అతనిగొట్టినవీరు - డాపరశురాముఁడు
పరశురామునిబట్టి - పరశువుంగొన్నట్టి
రణరంగభీముఁడీ - రామచంద్రుండే 240

అట్టిరామునిభార్య - నపహరించితివీవు
కామినిగాదామె - కాలనాగగు మీకు
భామిని గాదాపె - ప్రళయాగ్నితున్కయు
దాపుకేగితివేని - దగ్ధమైపోదువు 241

ఇప్పటికినైననీ - తప్పునుండెలిసికొని
శ్రీసీతనర్పించి - శ్రీరాముపేడుము
ప్రేమతోశరణమిడు - శ్రీరామచంద్రుండు
కానిచోతప్పదు - కర్మానుభవమన 242

రావణుండు కోపంబున - రక్కసాళి దిక్కుగాంచి
చయ్యన నీ కోతి గాణ్ణి - చంపుడంచు నాజ్ఞనిడగ
విజ్ఞానఖని యా - విభీషణుండప్పుడు
అన్నరావణు కెఱఁగి - యనె నిటు వినయుడై 243

అన్నరో నానుడి విని - గన్నడంజేయకుడి
దూత సంహార మ్ము - దోస మంచనెదరు
క్రోతిసింజంపుటన - ఘోరపాప ముగద
ఈవెఱుంగని ధర్మ - మెందు నుంగలదె 244

విధియింపుడు వలయునన్న - వేఱొకటేదైన శిక్ష
కాక, వీనిజంపినచో - కాగలలాభంబే మి?
వమ్ముజేయకుండ మొదల్ - కొమ్మద్రుంపగలదె ఫలము?
ఇంటివాని వదిలిపెట్టి - బంటుగాని గొట్టనేల? ననగ 245

శాంతించి రావణుఁడు - చల్లగానిటు పల్కె
అనుజ నీ వాక్యమ్ము - లతిధర్మయుక్తములు
వీఁకవీనింబట్టి - తోక గాల్చుడియనగ
రక్కసులు బట్టిరి - గ్రక్కునన్ హనుమను 246

అక్కసుగాడయ్యు - గిక్కురనకుండంగ
తననుగాదన్నట్లు - హనుమంతుడుండెను
కాకలందీరిన - సోఁకుడెగలప్పుడు
వానరశ్రేష్ఠు పెను - వాలమ్ము గ్రహియించి 247

పాతవస్త్రమ్ములం - గట్టిగా వడిజుట్టి
నూనెలాజ్యమ్ముల - నూనమ్ముగాబోసి
తిట్టుచును, మొట్టుచును - చుట్టునల్లడజేరి
అగ్గలిక మిగుల వా - రగ్గి ముట్టించిరి 248

డప్పులును, మద్దెలలు - తప్పెట్లు, తాళములు
గవులు మార్మ్రోయంగ - గణగణంగొట్టుచు
పింతజంతువునట్లు - పీధులంద్రిప్పిరి
సీతమ్మకీ వార్త - జేడియలుసెప్పిరి 249

డెందమునదద్దయుం - గుందియాభూపుత్రి
సామీరిదయమీఱ - చల్లగానేలుమని
రెండుశిరములవాని - సిండుమదివేడుకొన
అగ్నిచలువలుజిమ్మ - యాంజనేయునిగాచె 250

మంటలవ్వాలమున - మింటికెగయుచునున్నం
దంటయించుకలేదు - మింటిచూల్పట్టికి
అదిసీతమహిమయని - యనుమన్న యూహించి
ఆత్మలోనసెభక్తి - నభివందనముజేసి 251

ఆదుష్టచేష్టలకు - హనుమయ్యగిసియక
పత్తనపుసొబగంత - పవలుగానగవచ్చు
సిదెమంచియదనని - యెగిరెగిరిదూకుచు
నిప్పునింటింటికి - గుప్పనంగముట్టించె 252

విభీషణుండుండు - వేశ్మమొక్కటిదక్క
పీటినొనరించెజుమి - కాటిగాజిటికలో
పసిపాపలేడ్పులను - పశుపక్షిరావముల
దనుజతతిశోకముల - దశదిశల్ మార్మ్రోగె 253

లంకపొంకంబంత - నింకించిత్రుటిలోన
ముప్పురుల్ గాల్చిన - ముక్కంటికెనయౌచు
దనుజవనదహనుడు - అనిలాత్మజుఁడుహనుమ
శ్రీరాముమదినెంచి - జేరెంద్రికూటాద్రి 254

సంద్రమ్ములో ముంచి - చల్లార్చెవాలమును
విను వీధి విహారించు - విద్యాధరాదులు
నిస్తులానందమున - నివ్వటిల్లుచునుండి
ఆశీస్సులొసగి, ర - య్యంజనాతనయునకు 255

సంతసమ్మునబొంగు - సామీరి కత్తరి
నింతింతయనరాని - చింతయొక్కటి పొడమె
అడ్డులేకుండ, మి - న్నంటుపెన్మంటలం
బడి, పంటచెలిపట్టి - మడియకున్నేయని 256

ఎంతజాల్ముండనే - నెంతపనిసేసితిని
బుద్ధిహీనుఁడనాదు - బుద్ధిబుగ్గింగలిసె
అనుకొన్నఫలమేమి - యారాముఁడేనాకు
దిక్కంచు, సీతగన - దెప్పునంబరుపెత్తె 257

సేమముగనందున్న - సీతమ్మపొడగాంచి
మోదమునబాదముల - ముందుసాగిలబడి
సెలవిమ్మునాకింక - శ్రీరాముగననన
చింతాంబుధిన్మునిగి - చెప్పెజానకియిట్లు 258

క్షేమముందెలిపి, శ్రీ - రాముగొనిరమ్మన
మనోజవమ్మున - న్మారుతాత్మజుడపుడు
అబ్ధికిద్దరినున్న - యరిష్టాద్రిపైవాలి
తనవారిగూడికొన - తత్తఱంబడుచు 259

కాలూదికొండపై - కేల్దోయినెగబట్టి
ఒక్కదూకుననెగుర - యక్కడంగలయట్టి

జంతుసంతతులన్ని - జల్దరించగనొడల్
కొండయేకదలెనని - కొందలంబడిమదిని 260

పరువులిడసాగె, దమ - పట్లన్ని తప్పిపో
మహితతేజోశాలి - మారుతాత్మజుడపుడు
అంబరమ్మునకెగసి - యంబుదంబులగలిసి
కనుపడియుగనుపడక - కారుమబ్బుల మధ్య 261

అంబుజారింబోలె - డంబు మీఱగనుండె
అటనుండిలంఘించి - యబ్ధి మధ్యంబున
మంచి మిత్రుండైన - మైనాకుమైసి మీఱి
మహేంద్రగిరిగాంచి - మదిబ్రమోదమ్మున 262

సింహనాదమొనర్చె - జెవులుజిల్లులువోవ
ఆరావమునువిన్న - యద్దరింగపులెల్ల
హనుమవచ్చెనటంచు - నానందమునదేలి
కొమకొమ్మకెగురుచు - గుప్పిగంతులువైచి 263

శిఖరాగ్రములకెక్కి - చేతులాడింపుచు
స్వాగతముబలికిరి - సామీరికవ్వారు
హనుమక్రిందకువచ్చి - యానందమెదబొంగ
వరుసపెదపిన్నలకు - వడినెఱఁగిదీపించె 264

జరిగినకథనంత - జరిగినట్లువచించి
ఇకజరగవలసినది - యిప్పుడేతేల్చుడు
అలఁతిగాదలపకుం - డసురనాథునిశక్తి

జానకిందాకియుం - జావడెంతతపస్వి? 265

అసినవిసియంగదుం - డాయుర్వ్విజనుదెచ్చి
శ్రీరామకర్పించి - చింతతొలగింతమన

జాంబవంతాదులు - చక్కనాలోచించి
మొదలురామునిగదిసి - పిదపయోచింతమన 266

బాగుబాగనివారు - సాగియచ్చటనుండి
మార్గమధ్యములోన - మధువనంబును సొచ్చి
మధువంతయుం గ్రోలి - మత్తుగొని వనమంత
పాటలంబాడుచు - వసుధబడగూల్చిరి 267

వనమాలి దధిముఖుడు - వారింప వారిని
బఱుకుచుం కొందఱు - గోరుకుచుం కొందఱు
గర్జించి కొందఱు - భర్జించి కొందఱు
గేలిగాల్పుచు వాని - నేలబడగొట్టిరి 268

అర్కజుని సముఖమున - కరిగియాతోటీడు
మధువనంబున గపుల - కథనెల్ల వివరింప
కపిరాజు హర్షించి - గ్రక్కున నన్నీవేగి
కపులందఱిని నాదు - కడకంపుమనియనెను 269

అతడరిగి చెప్పగా - నంగదుని యానతిని
పెనువేగమున వారు - వినువీధికిన్నెగిరి
కిలకిలారావముల - గిష్కింధకుంజేరి
రామసుగ్రీవులకు - ప్రేమమై మ్రొక్కిరి 270

భక్తి సౌమిత్రికి - ప్రణతులొనరించిరి
రాముపాదాబ్జముల - వ్రాలి వాతాత్మజుడు
సేమమె మాయమ్మ - సీతమ్మకని పలుక
శ్రీరాము వదనమున - జిరునగవు గనుపించె 271

కొండంత ఖుసిదనదు - కువలయాక్షిగురించి
అచటి వృత్తాంతమ్ము - లడుగ శ్రీరాముండు
వినయమున జేమోడ్చి - హనుమ మడీగతిబల్కె
శతయోజనాయత - సాగరమ్మును దాటి 272

భూజాతగనుగోర్కి - బోయిచేరితిలంక
ఆలంకనొకచోట - నశోకవనములో
శింశుపాగ ముక్రింద - శీలవతి సీతమ్మ
పివరింపగారాని - వేదనలగుందుచు 273

శోకించి, శోకించి - శుష్కించి పోయెను
ఒంటిపేనలితోడ - కంటకూరుకులేక
కడుపుగాలుచునుండ - కటికనేలనుబండి
జీపించుచుండెను - జీపితేశునిజూడ 274

రాముని కిగుర్తుగా - రామ! యేమిత్తువన
సౌబగులగనియైన - చూడామణిందీసి
నాగుర్తుగాదీసి - నాపిభునకిమ్మనుచు
నాహస్త మందుంచె - నాతల్లి సీతయని 275

ఆమణినినందించె - నారామచంద్రునకు
అదిచూడరామునకు - మదిబాధయధికమై
యింకేమిసెప్పె, నా - యింతిజానకియన
శ్రీరామపాదముల - శిరముంచిహనుమన్న 276

రయముమైవచ్చి తన - రమణిఁగొనిపొమ్మను
మరిదిసౌమిత్రిని - మరచిపోలేదను
సుగ్రీవునకు మదిని - శుభముగోరితినన్మ
శ్రీరామశ్రీరామ - శ్రీరామయంటినను 277

ఇది శ్రీహనుమచ్చరణారపింద మిళిందాయమాన మనోవైభవ, ధూళిపాళ శంకరయ్య రత్నమ్మల తనూభవ, సుజన పిధేయ, కళాసరస్వతి, నాటకకళా ప్రపూర్ణేత్యాది బిరుదాంకిత సీతారామశాస్త్రి ప్రణీతంబైన గేయరామాయణ కావ్యమందు సుందర కాండము

శ్రీ హనూమద్రామార్పణమస్తు

శ్రీ శ్రీ శ్రీ